

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## దివ్యాంగుడికి ఎంపి వేమిరెడ్డి ఆర్థిక సహాయం



**నెల్లూరు రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయిన దివ్యాంగుడికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 50 వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాళెం గ్రామానికి చెందిన పొనవాడ రమేష్ బాబు రైలు ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోయారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని మొరపెట్టుకోవడంతో చలించిపోయిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందుకున్న రమేష్ బాబు ఎంపి వేమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గోలగమూడి వెంకయ్య స్వామి అలయంలో కాకాణి పూజలు



**వెంకటాచలం ఆగస్టు 22 ప్రభాతవార్త :** గొలగమూడి వెంకయ్య స్వామి అలయంలో మాజీ మంత్రి కాకాణి గోర్దన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరాధన సందర్భంగా గోలగమూడికి కాకాణి రావడంతో అలయంలో కాకాణికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివో బాలసుబ్రహ్మణ్యం కాకాణిని శాలువతో సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అంజనేయ అలయంలో కాకాణి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. గొలగమూడికి కాకాణి రావడంతో అదిక సంఖ్యలో కార్యకర్తలు నాయకలు గొలగమూడి చేరుకోని కాకాణికి స్వాగతం పలికారు. ఈకార్యక్రములో కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైసిపి ఉపాధ్యాక్షులు మందల వెంకటశేషయ్య, దాసరి భాస్కర్‌గౌడ్, వాకాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆదాల

### ఉప్పుటూరు గ్రామ రైతుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చ



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన ఓ ఆనంద్‌ని మాజీ పార్లమెంట్ సభ్యులు నెల్లూరు రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డితో కలిసి గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో మాజీ ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి కొన్ని విషయాలు పైన సమగ్రంగా చర్చించారు. అదే విధంగా వైసిపి కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమ కేసుల వ్యవహారంపై ఈ సందర్భంగా రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల వైసిపి కార్యకర్తలకు సంబంధించిన పలు సమస్యలపైన మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డితో కలిసి రూరల్ వైసిపి ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ ఓ ఆనంద్‌తో చర్చించారు. నెల్లూరు రూరల్ మండలంలోని ఉప్పుటూరు గ్రామానికి సంబంధించిన ఆ గ్రామ రైతులతో కలిసి రూరల్ వైసిపి ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయ్ కుమార్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమగ్రంగా చర్చించారు.

## జిల్లా డిప్యూటీ సిఈవోని కలిసిన డివీఎంసి సభ్యులు


### కొప్పాల రఘు, సుబ్బరాయుడు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా డిప్యూటీ సిఈవో భూపతి చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, పోలవరపు సుబ్బరాయుడు, సీనియర్ దళిత నేత అరుణ కృపాకర్, మహిళా నాయకులు అమ్ములు, సౌజన్య పూల మొక్క అందజేసారు.

## సమాజంలో చెడు ప్రభావాలకు లోను కాకుండా

### మంచిగా మెలగాలి



**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త :** సమాజంలో చెడు ప్రభావాలకు, ఆవేశాలకు లోనుకాకుండా మంచిగా మెలగాలని కావలి సీనియర్ సివిల్ జడ్జి యం. శోభ పిలుపునిచ్చారు. కావలి సబ్‌జైలులో కావలి మండల లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తి శోభ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సబ్ జైలులో వున్న ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో గౌరవంగా జీవించాలన్నారు. నేర ప్రవృత్తికి దూరంగా వుండాలన్నారు. క్షణికావేశాలకు లోనై జైలు పాలు కావద్దన్నారు. జైలు సూపరింటెండెంట్ చినసుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెరా, ఓఏఈ పరీక్షలు చేయించుకోవాలి



**నెల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త- వైద్యం :** పుట్టిన ప్రతి పసిబిడ్డకు బెడా, ఓఏఈ పరీక్షలు చేయించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య కోరారు. పసిపిల్లల్లో వినికిడి లోపం ఇతర సమస్యలుంటే ఈ పరీక్షల ద్వారా కనుక్కొని సకాలంలో నయం చేసుకోవచ్చన్నారు. గురువారం నగరంలోని పొగతోట ఎస్-2 సమీపంలో రిథమ్ స్పీచ్, హియరింగ్ సెంటర్‌ను డీఎంహెచ్ఓ పెంచలయ్య ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ అశోక్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. పసి పిల్లల్లో వినికిడి, మాటలు రాని వారితో పాటు ఇతర సమస్యలున్న వారి కోసం ప్రైవేటు యాజమాన్యంలో తొలిసారిగా ఇలాంటి పరీక్షలు చేస్తున్న రిథమ్ స్పీచ్ సెంటర్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజలకు మంచి వైద్యసేవలందించాలని కోరారు. బవంఏ రాష్ట్ర నాయకుడు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ అత్యాధునిక పరీక్షలు, సౌండ్ ప్రూఫ్ గదులతో పాటు వినికిడి యంత్రాలు ఇక్కడ అందుబాటులో ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. పసి పిల్లల నుంచి వృద్ధాప్యంలో ఉన్న వారికి సైతం ఇక్కడ వినికిడి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిచ్ ఆసుపత్రి సీఈఓ డాక్టర్ భాస్కర్, సైకియాట్రిస్ట్ దాసుబాస్, ఈఎన్టీటీ డాక్టర్ దేసు మురళీకృష్ణ, పీడియాట్రిక్ వార్డర్ డాక్టర్ రాజేష్, న్యూరాలజిస్టు డాక్టర్ యామిని, డెర్మటాలజిస్టు డాక్టర్ హర్షవర్ధన్, స్పీల్ అండ్ హియరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ముగ్గురు సిఐల నియామకం

**నెల్లూరు క్రైం, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వివిధ స్టేషనులకు కొత్తగా ముగ్గురు సిఐటను నియమిస్తూ గుంటూరు రేంజి ఐటి సర్వశ్రేష్ఠ త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేసారు. మెరైన్‌లో పనిచేస్తున్న ఆర్ఎస్ కిషోర్ కుమార్‌ను నెల్లూరు వేదయపాలెం స్టేషన్ సిఐగాను, రేంజ్ విఆర్‌లో ఉన్న బి. పాపారావును కావలి రూరల్, జె. శ్రీనివాస్‌ను గూడూరు రెండవ పట్టణ సిఐగాను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఇసుక రవాణాకి సంబంధించి కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పి కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇసుక రేట్లు గురించి రవాణాకి సంబంధించి తీసుకొనిపోయే వాహనాలు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు కలెక్టర్ వివరించారు. ఇసుక రిచ్ నుంచి వెళ్లే వాహనాలు తప్పనిసరిగా సరైన పత్రాలుతో రవాణా చేయాలని సందర్భంగా సూచించారు. ఇసుక సంబంధించి ఏమైనా అవకతవకలు నిర్వహిస్తే చట్టబద్ధమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇసుకకు ఒక రేటు అనేది ఆమోదించారని దాని ద్వారానే ఇసుక రవాణా జరుగుతుందని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ ఉంటుందని ఏమైనా ఇసుక సంబంధించిన సందేహాలు కంప్లైంట్‌లు ఉన్న ఈ నెంబర్‌కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. దీనికి సంబంధించి 15 కిలో మీటర్ల నుంచి 60 కిలో మీటర్ల వరకు ఒక రేటు ఫిక్స్ చేశారని తెలిపారు. ఐదు కిలో మీటర్లు లోపల ఒక ట్రాక్టర్‌కి 800 రూపాయిలు నాలుగు టన్నులు, 15 కిలోమీటర్ల లోపలైతే 1500 రూపాయిలు, 16 నుంచి 30 కిలోమీటర్లు అయితే 2400, 31 నుంచి 45 కిలో మీటర్ల లోపలైతే, 3000 రూపాయిలు, 40 నుంచి 60 కిలో మీటర్లు లోపల అయితే 3500 చెల్లించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల ప్రకారమే ఇసుక రవాణా కొనసాగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. 60 కిలో మీటర్లు దాటితే, ఒక ట్రాక్టర్‌కి 60 కిలో మీటర్లుకి 12 రూపాయిలు చొప్పున చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో మర్రిపాడు ఇసుక రీచ్ అందుబాటులో ఉందని తెలిపారు. బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని మర్రిపాడులో కార్యాలయం అందుబాటులో ఉంటుందని రేపటి నుంచి ఇసుక అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే 08612943569 నెంబర్‌కి కాల్ చేసి కంప్లైంట్ చేయాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు.

## గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించాలి





**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 23న శుక్రవారం నిర్వహించే గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కృష్ణతేజ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో ఉన్న చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ చెత్త నుంచి సంపద కేంద్రంలో తయారయ్యే వర్మికంపోస్టును ఎక్కడ విక్రయిస్తున్నారు.. ప్లాస్టిక్ వ్యర్థాలను ఏమి చేస్తున్నారు.. ప్లాస్టిక్ బాటిళ్లు , గాజు బాటిళ్లను కేజీ ఎంతకు విక్రయిస్తున్నారు అనే విషయాలను ఆరా తీశారు. అదేవిధంగా ఈ చెత్తను ఎక్కడ నుంచి ఏ విధంగా సేకరిస్తున్నారు అనే విషయాలను కూడా ఆయన ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. దీనికి ప్రజల సహకారం ఎలా ఉంది అనే విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఇనమడుగు గ్రామ పంచాయతీలో శుక్రవారం జరగనున్న గ్రామ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, డ్వామా ఇన్‌చార్జి పీడీ శ్రీనివాసులు, డీపీవో సుస్మితారెడ్డి, డీఎల్‌డీవో వసుమతి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాల్, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ గౌతమ్, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ నిర్మలా నందబాబా, డ్వామా ఏపీడీ మృదులత, వివిధ శాఖల ఏఈలు పరమేశ్వరలింగం, మాధవయ్య, జగదీష్, గ్రామ సర్పంచ్ దామెర్ల ప్రమీలమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏపీవో సుబ్బారావు, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఉన్నారు.

## కార్పొరేషన్‌కి రూ.75 కోట్లు గండి

### మంత్రిఅనే భ్రమలోనే ఉన్న కాకాణి

### అవినీతికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**నెల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త- వైద్యం :** మార్ట్ గేజ్‌లో ఉన్న వాటిని డబ్బులు తీసుకుని అనధికారికంగా విడుదల చేయడంతో నగర కార్పొరేషన్‌కి దాదాపు రూ.65 కోట్లు నష్టం వాటిల్లిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ఆరోపించారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆనం వెంకటరమణారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలోనే కాకుండా రాష్ట్రంలో కార్పొరేషన్లని మాజీ ముఖ్య మంత్రి జగన్, మాజీ మంత్రి బొత్స సత్యనారా యణలు నిట్టనిలువునా దోచేసుకున్నారన్నాడు. ఈ దోపిడీలను ఎలా చేయాలనేది ఐఏఎస్ అధికారులు వారికి నేర్పించారని తెలియజేశాడు. అదే విధంగా మార్ట్ గేజ్ ముసుగులో నెల్లూరు కార్పొరేషన్‌ని దోపిడి చేశారన్నాడు. డబ్బులు ఇస్తే కార్పొరేషన్‌లో ఏ తాకట్టునైన రిలీస్ చేసేస్తారన్నాడు. ఇప్పుడు బయటకు వచ్చింది కొన్నేనని, ఇంకా వంద ఫైల్స్ ఉన్నాయని, నేను డ్యాష్ బోర్డు ద్వారా తీసుకున్నానని ఆనం వెంకటరమణారెడ్డి తెలియజేశాడు. కార్పొరేషన్‌లో అవినీతికి ప్రధాన కారణం ఐఏఎస్ అధికారులు హరిత, వికాస్ మర్మత్, అసిస్టెంట్ కమీషనర్ చిన్నడు ప్రధాన కారకులన్నాడు. అవినీతికి పాల్పడిన బిల్డర్ల మీద విచారణ అధికారులు కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించాడు. కనీసం కార్పొరేషన్ ఉద్యోగి కాకపోయిన కార్పొరేషన్‌లో మార్ట్ గేజ్ రిలీజ్ చేశాడని తెలిపాడు. రోడ్లో పోయేవాళ్లు సంతకం పెడితే రిజిస్ట్రేషన్, మున్సిపల్ కమీషన్ అధికారులు రిలీజ్ చేసి కోట్లు సంపాదించారని వెల్లడించారు. కార్పొరేషన్‌లో దోపిడికి పాల్పడిన దోపిడి దారులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో నగర ప్రజలకు టాక్స్ అప్పు ఉన్నారన్నారు. మంత్రి నారాయణ చొరవ తీసుకుని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆనం కోరారు. కార్పొరేషన్‌లో విచారణ అధికారి డీఎస్పీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆనం వెంకటరమణారెడ్డికి దొరికిన ఆధారాలు డీఎస్పీకి దొరకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నెల్లూరు కార్పొరేషన్‌లో త్వరలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగే అవకాశం ఉందని తక్షణమే కలెక్టర్ తనిఖీలు చేపట్టకపోతే కీలక ఆధారాలు అగ్నికి ఆహుతైపోతాయని తనిఖీలు చేపట్టాలని వెంకటరమణారెడ్డి విజ్ఞప్తి చేశాడు. కాకాణి ఇంకా మంత్రి అనే భ్రమలో నుండి బయటకు రాలేకున్నా ఉన్నాడని, కాకాణి తోడేరులో వేసిన లేఅవుట్ అనుమతులు లేకుండా వేస్తే అధికారులు చర్యలు తీసుకుంటే సోమిరెడ్డికి ఏం సంబంధం ప్రభుత్వానికి డబ్బులు కట్టకుండా పనులు చేసుకోవడం కాకాణికి అలవాటుగా మారిపోయిందని ప్రభుత్వానికి డబ్బులు రావడం కాకాణికి ఇష్టం లేదని ఆనం ఆరోపించాడు. తోడేరులో కాకాని వేసి అక్రమ లేఅవుట్‌కు సోమిరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత అధికారికంగా ఆ లేఅవుట్‌కు రూ.70లక్షల రూపాయలు ప్రభుత్వానికి కట్టించాడని దీని విషయంలో సోమిరెడ్డిని అభినందించాలన్నారు. అనుమతులు లేకుండా కాకాణి గోవర్ధన్‌రెడ్డి లేఅవుట్లు వేసిన ప్రశ్నిస్తే అందుకు సోమిరెడ్డిని విమర్శించడం సరికాదని అన్నాడు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఇంకా తాను మంత్రినే అనుకుంటున్నాడని ఎద్దేవ చేశారు. కార్పొరేషన్ స్కామ్‌లో ఉన్న వైసీపీ నాయకులు, ఐఏఎస్ అధికారులు, డీఎస్పీలను అరెస్టు చేయాల్సిందేనని వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశాడు. పోలీసులు చర్యలు తీసుకోకపోతే నేనే స్వయంగా కేసులు పెడతానని ఆయన హెచ్చరించారు.

## రోడ్డు ఆక్రమణలపై జరిమానాలు వేయండి

### చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము-కమిషనర్ సూర్య తేజ





**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 22, ప్రభాతవార్త:** పాదా చారులు, వాహన చోదకులకు అడ్డంకిగా మారి నెల్లూరు ట్రాఫిక్ అంతరాయాలకు కారణమవుతోన్న రోడ్డు ఆక్రమణలపై జరిమానాలతో కూడిన కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ వెల్లడించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనులు పర్యవేక్షణలో భాగంగా గురువారం ఉదయం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుంచి సిరి మల్టీ కాంప్లెక్స్, అర్చన సినిమా హాలు మార్గంలో ఏసీ కూడలి వరకు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ కూడళ్లలోని ఐ ల్యాండ్ లను, డివైడర్లను పరిశీలించిన కమిషనర్, వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి పచ్చదనం పెంచాలని సూచించారు. ఫుట్ పాత్ లపై ఎలాంటి వాణిజ్య, వ్యాపార సైన్ బోర్డులు పెట్టవద్దని దుకాణాదారులకు తెలియజేసి వాటిని తొలగించారు. నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లను పరిశీలించి ఆక్రమణలపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. ట్రంక్ రోడ్డు ప్రాంతంలోని లాడ్జీలు, హోటళ్ళు ఇతర వాణిజ్య భవనాలను తనిఖీ చేసి వాటి అనుమతులు, డ్రైను త్రాగునీటి కనెక్షన్ పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ సూచించిన ప్రమాణాలు, నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అలాగే ఏ.సి కూడలి సమీపంలోని బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయించడం, వ్యర్థాలను రోడ్లపై వేయడాన్ని గమనించిన కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ.లు సంజయ్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, టి.పి.ఓ ప్రకాష్ డి.ఈ.ఈ అనిల్, రెవెన్యూ అధికారి సమద్, ఇంజనీరింగ్, ప్లానింగ్ పబ్లికహెల్త్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి

### సిఈఓ జిజె రావు వెల్లడి

### దేశంలోనే మొట్టమొదటి సారి నేడు అదాని కృష్ణపట్నం పోర్ట్ ఎలక్ట్రికల్ లోడర్ ప్రారంభం

### వారం రోజుల్లో మరో రెండు ఎలక్ట్రికల్ లోడర్లు రాక







**ముత్తుకూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం అదాని కృష్ణపట్నం పోర్ట్ నిరంతరం కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జిజె రావు వెల్లడించారు. కృష్ణపట్నం పోర్టులో గురువారం ఎలక్ట్రికల్ వోల్వా లోడర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పోర్టు లేని విధంగా మొట్టమొదటిసారిగా కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్‌ను ఉపయోగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలక్ట్రికల్ లోడర్ వలన కాలుష్య నివారణతో పాటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగానే అదాని కృష్ణపట్నం పోర్టు మూడు ఎలక్ట్రికల్ లోడర్‌లను తీసుకొని రావడం జరిగిందని ముందుగా ఒక లోడర్‌తో పని ప్రారంభించడం జరిగిందన్నారు. మరో రెండు లోడర్లు వారం రోజుల్లో కృష్ణపట్నం పోర్టుకు చేరుకుంటాయన్నారు. దేశంలో ఏ పోర్టులో ఎక్కడా లేని విధంగా అదాని కృష్ణపట్నం పోర్టులో ఎలక్ట్రికల్ లోడర్‌లను ఉపయోగించడంలో రికార్డ్ సృష్టించడం జరిగిందన్నారు. ఒక లోడరు గంటకు 18 లీటర్లు డీజిల్ వినియోగించడం జరుగుతుందని దీని వలన ఒక గంటకు 1157.8 కిలోల ఉధారాలు వెలువడుతాయని సంవత్సరానికి 424 టన్నులు ఉధారాలను ఎలక్ట్రికల్ వాహనాలతో కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో అదాని కృష్ణపట్నం పోర్టులో ఎక్కువ శాతం ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగించి కాలుష్యం నివారణకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. సుమారు ఒక ఎలక్ట్రికల్ లోడర్ 2 కోట్ల 80 లక్షలు విలువ చేస్తుందని ప్రస్తుతానికి అదాని కృష్ణపట్నం పోర్టులో మూడు లోడర్లు తీసుకురావాడం జరుగుతుందన్నారు. ఒక గంట చార్జింగ్ చేయడం వలన నాలుగు గంటలు నిరంతరంగా లోడర్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, లాజిస్టిక్స్ హెడ్ శ్రీధర్, సేఫ్టీ మేనేజర్ వేణు, టెక్నో కమర్షియల్ హెడ్ రమేష్ బాబు, కోల్ యార్డ్ హెడ్ విజయ మజ్జి, ఈహెచ్‌హెడ్ వేణుగోపాల్ రెడ్డి, రామకృష్ణ, గంగా సతీష్, వివిధ విభాగాలు హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్ని తక్షణమే ఏర్పాటు చేయాలి

**బిట్రగుంట, ఆగస్టు 22 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పారిశ్రామికవాడలలో తరచు జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో వుంచుకుని ప్రాణనష్టాలను నివారించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు రాష్ట్ర ప్రజా ఆరోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ మేకల వెంకట రమణయ్య విజ్ఞప్తి చేశారు. గతంలో పరవాడలోని ఆల్కలిక్ మెటల్ లిమిటెడ్, జగ్గయ్యపేటలోని ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ, అచ్యుతాపురంలోని వసంత్ కెమికల్ ఇండ్రస్టీ, పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, స్మైల్ ఎక్స్ తదితర చోట ప్రమాదాలు సంభవించాయన్నారు. వీటి కారణంగా ప్రాణ నష్టం జరిగిందన్నారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు ప్రాణహాని జరగక ముందే పారిశ్రాక ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందన్నారు. నెల్లూరు శ్రీసిటీ, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడలలో వీటిని ఏర్పాటు చేయడంతో పాటు నిపుణులైన వైద్య సిబ్బందికి శిక్షణ, అవసరమైన పరికరాలు, మౌలిక సదుపాయాలు, అత్యవసర రవాణా వ్యవస్థ ఏర్పాటుపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వరుస ప్రమాదాలలో కార్మికులు మృతి చెందడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని తెలిపారు.

## గోగులపల్లిలో పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట



**అల్లూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** గ్రామదేవత పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అల్లూరు మండల పరిధిలోని పడమర గోగులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గురువారం శాస్త్రోక్తంగా వేదపండితులు నిర్వహించారు. అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక పూజలు అనంతరం నూతన ధ్వజ స్తంభ, విగ్రహ యంత్ర, సర్వప్రతిష్టాపన, మహాకుంభాభిషేకం కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ద న్‌రెడ్డి దంపతులు, వేమిరెడ్డి కోటారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి బంధువులు రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనింది. ప్రతిష్ట కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కంప్యూటరీకరణ విధానంలోని సమస్యల పరిష్కారానికి ఆందోళన



**వింజమూరు, ఆగస్ట్ 22ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా నాబార్డ్ సహకారంతో రాష్ట్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో జరుగుతున్న కంప్యూటరీకరణ విధానంలో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంపా ్లయిూస్ సంఘం , పిఎసిఎస్ ఎంప్లాయిూస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. వింజమూరు సొసైటీ సిఇఒ మేకల రమణయ్య, కుడుముల దిన్నెపాడు సిఇఒ ఎస్.కె.మస్తాన్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ఎంప్లాయిూస్ యూనియన్ పిలుపుమేరకు ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అందులో భాగంగా గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యామన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సహకార సం ఘాల కంప్యూటరీకరణ డేటా ఎంట్రీ ప్రక్రియ అనుభవం కలిగిన ఒక ప్రవేటు కంపెనీ ద్వారా నిర్వహిం చారన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు డేటా ఎంట్రీపై అవగాహన కల్పించకుండా ఉద్యోగులపై వత్తిడి చేస్తూ ఈ డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిూస్ కానీ, పిఎసిఎస్ ఎంప్లాయిూస్ కానీ కంప్యూటరీ కరణ పై ప్రాధమిక శిక్షణ ఇవ్వకుండా నిర్దిష్టమైన అవగాహన కల్పించకుండా ఈప్రక్రియను చేపడుతున్నారన్నారు. దాంతో భవిష్యత్తులో సహకార సంఘాల్లో జరిగే లావాదేవీల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అనుభవజ్ఞులైన వారితో డేటా ఎంట్రీ చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో సిద్దనకొండూరు సిఇఒ మహేంద్ర, సహకార బ్యాంక్ సూపర్‌వైజర్ సింధు, సిబ్బంది రాధిక , మానస , వేణు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంపు



**వింజమూరు, ఆగస్ట్22ప్రభాతవార్త:** వింజ మూ రు మేజర్ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారి శుధ్య కార్మికులకు వేతనాలను పెంచారు. గురు వారం సర్పంచ్ నల్లగొండ్ల సుజన , ఉప సర్పంచ్ మిడ దాల జయలక్ష్మి ల అధ్యక్షతన పంచా యతీ అత్య వసర సమావేశం నిర్వహిం చారు. ఈ సమా వేశంలో పారిశుధ్య కార్మికుల వేతన పెంపు తీర్మా నాన్ని ఆమోదించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పంచా యతీలో 59మంది పనిచేస్తున్నారని మహిళలకు గతంలో 9వేలు ఉండగా ప్రస్తుతం 10,500, పురుషులకు 10,500ఉండగా 11వేల రూపాయలకు వేతనం పెంచామన్నారు. వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పనుల గుర్తింపుకై గ్రామసభలు

**వింజమూరు, ఆగస్ట్22ప్రభాతవార్త:** మహా త్మాగాంధీ గ్రామీణ ఉపాదిహామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో కొత్తగా చేపట్టాల్సిన పనులను ప్రతిపాదించుటకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాజేష్‌బాబు తెలిపారు. శుక్రవారం బుక్కాపురం సచివాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షకీల అధ్యక్షతన ఉదయం 10గంటలకు, ఎ.కిస్తీపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుజాత అధ్యక్షతన, గుండెమడకల సచివాలయంలో అగ్రికల్చర్ ఎఇఒ మనోహర్ అధ్యక్షతన , నల్లగొండ్ల గ్రామ పంచాయతీ ఐకెపి సిసి కృష్ణమూర్తి అధ్యక్షతన , వింజమూరు పంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ ఎఒ ఎం.మురళీకృష్ణ అధ్యక్షతన , ఊటుకూరు సచివాలయంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన, రావిపాడు పంచాయతీ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిఒ మహబూబ్‌సుభాన్ అధ్యక్షతన , శంఖవరం సచివాలయం లో అగ్రికల్చర్ ఎఒ శివనాగేశ్వరరావ్ అధ్యక్షత, నందిగుంట పంచాయతీ కార్యాలయంలో ఇరిగేషన్ ఎఇ వైష్ణవి అధ్యక్షతన , కాటేపల్లి పంచాయతీలో ఆర్అండ్‌బి ఎఇ సాయికృష్ణ అధ్యక్షతన, చాకలికొండ సచివాలయంలో హౌసింగ్ ఎఇ సయ్యద్ ఫిరాన్ అధ్యక్షతన , జనార్ధనపురం పంచాయతీ కార్యాలయంలో ఐకెపి ఎపిఎం కృష్ణారావ్ అధ్యక్షతన, కొత్తపనుల ప్రతిపాదనలకు గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశాలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ గ్రామసభల్లో ఉపాది పనులకు వచ్చే కూలీలకు వారి చేయాల్సిన పనివిధానాలు, హక్కులు , చేపట్టిన పనుల పురోగతి పై అవగాహనకల్పిస్తారన్నారు. క్షేత్రసహాయకులు, మేట్లు, సాంకేతిక సహాయకులు హాజరవుతారన్నారు.

## కావలి అక్రమ లేఅవుట్లపై కన్నెర్ర చేసిన మున్సిపల్ అధికారులు !

### లేఅవుట్లు వేసిన వారి పేర్లతో పబ్లిక్ నోటీసు విడుదల చేసిన మున్సిపాల్టీ !!
### అక్రమ లేఅవుట్ల నిర్వాహకులందరూ వైసిపి నేతలే !!!
### లబోదిబోమంటున్న ప్లాట్ల కొనుగోలుదారులు !!!!

కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త కావలి మున్సిపాల్టీ పరిధిలో దాదాపు 145 ఎకరాలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు వేశారని ఈ లేఅవుట్లలో స్థలం, ప్లాటు కొనుగోలు చేయుట చట్టవిరుద్ధమని కావలి మున్సిపల్ కమిషనర్ హెచ్చరికలతో కూడిన పబ్లిక్ నోటీసు విడుదల చేశారు. ఈ అక్రమ లేఅవుట్లలో ప్లాట్లకు అమ్మకం, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవని తెలిపారు. అంతేకాకుండా ఎటువంటి భవన నిర్మాణాల అనుమతులు మంజూరు చేయబడవని తెలిపారు. మౌలిక వసతులైన రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజి సదుపాయాలు కల్పించబడవని హెచ్చరికలు చేశారు. అనధికార లేఅవుట్లు వేసి అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు,డెవలపర్స్‌పైన చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. కావలి పురపాలక సంఘం పేరుతో ఈ నెల 21వ తేది పబ్లిక్ నోటీసును విడుదల చేశారు. దీంతో అక్రమ లేఅవుట్ల నిర్వాహకులు, ప్లాట్లు కొనుగోలుదారులు బెంబేలెత్తిపోయారు. మున్సిపాల్టీ విడుదల చేసిన పబ్లిక్ నోటీసు తీవ్ర సంచలనంతో పాటు చర్చనీయాంశమైంది. ఈ పబ్లిక్ నోటీసులో అనధికార లేఅవుట్ల పేర్లను ప్రచురించారు. పట్టణానికి చెందిన వైసిపి నేతలైన ఈతముక్కల మురళిరెడ్డి, వేముల చెన్నకేశవనాయుడు, మన్నెమాల సుకుమార్‌రెడ్డి, దుంపా భాస్కర్‌రెడ్డి, తిక్కవరపు శ్రీనివాసులరెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, గౌతనబోయిన సుబ్రమణ్యం, రాజ్‌పుట్ సీతారామ్‌సింగ్, ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి, సిద్దారెడ్డి రవికుమార్ పేర్లతో సర్వే నెంబర్లు పొందుపర్చారు. అంతేకాకుండా ఈ అక్రమ లేఅవుట్లు ఏఏ ప్రాంతాలలో వేశారో వాటిని కూడా పొందుపర్చారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో దాదాపు 145 ఎకరాలలో అక్రమ లేఅవుట్లు చోటుచేసుకున్నట్లు మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఇదిలావుంటే ఈ అక్రమ లేఅవుట్లలో ప్రభుత్వ స్థలాలు, నీటి గుంటలు, చెరువులు, కాలువలు కబ్జా చేశారన్న ఫిర్యాదులను పురస్కరించుకుని మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు లేఅవుట్లపై పడటం తెలిసిందే. కొన్ని అక్రమ లేఅవుట్లలో కబ్జా అయిన కాలువల్ని తీశారు. చెరువుల గుంటల్ని గుర్తించి మార్క్ వేశారు. ఈ లేఅవుట్లలో ఏ మేరకు ప్రభుత్వానికి చెందిన వాటిని కబ్జా చేశారో అన్న వివరాలు సేకరించారు. ఈ అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, ఇళ్లు నిర్మించిన వారు లబోదిబోమంటున్నారు. కావలిలో ఏ నోట విన్నా ఇదే హాట్ టాపిక్‌గా చర్చించుకుంటున్నారు.

## నిర్మల్ కుమార్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం




**నెల్లూరు, ఆగస్టు22 ప్రభాతవార్త-విద్య :** సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలను ఆదుకోవటంలో అబైడింగ్ చర్చి నిర్వాహకులు నిర్మల్ కుమార్ చేస్తున్న సేవలు భావి తరాలకు స్ఫూర్తిదాయకమని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక చర్చిలో పేదల మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూయువ కేంద్ర జిల్లా అధికారి మహేందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్‌లో కలిసి గునుకుల దంపతులు ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత అనేక సంవత్సరాలుగా రోగ గ్రస్తులైన సుమారు 300మంది బాధితులను న్యూట్రీషన్ ఆహారాన్ని నిర్మల్‌కుమార్ అందించటం జరుగుతుందన్నారు. అలాగే వెనుకబడిన పేద మహిళలను చేరదీసి వారికి ప్రతి ఏటా కుట్టు మిషన్లను అందింటచం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కూడా పేద మహిళలకు జీవనోపాదిని కల్పించటం కోసం కుట్టు పనిలో శిక్షణ ఇప్పించి, వారికి కుట్టు మిషన్లను వితరణ చేయటం గర్వకారణమన్నారు. ఇప్పటికే 80మందికి ఈయన ఈ కుట్టుమిషన్లను పంపిణీ చేయటం జరిగిందన్నారు. విజయవతంతంగా ఉద్యోగ విరమణ చేసిన నిర్మల్ కుమార్ ఉద్యోగ విరమణ అనంతరం సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలకు తమ వంతుగా రాజకీయాలనుండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. డబ్బులు సంపాదిస్తే అందరికి సుఖాలు గుర్తుకు వస్తాయని, నిర్మాల్‌కుమార్ లాంటి కొందరికే సమాజ సేవ గుర్తుకు వస్తుందన్నారు. ఆయనను అందరూ సూ ఫ్రూర్తిగా తీసుకోవాలన్నారు. అలాగే తమ ఆరాద్య హీరో మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం రోజున ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక వాదులు డేవిడ్, శోభ తదితరులు పాల్గొన్నారు.

## వెపినాపి పిహెచ్‌సిలో ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన



**వెపి నాపి (రావూరు), ఆగష్టు 22 ప్రభాత వార్త:** ఫ్లోరోసిస్ వ్యాధిపై ఆవగాహనా కార్యక్రమం గురువారం రాపూరు మండలంలోని వెపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫ్లోరోసిస్ జిల్లా కన్సల్‌టెంట్ డాక్టర్ సి.హెచ్ దివ్య పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా ఆమె ఫ్లోరోసిస్ వ్యాధి ఎలా వస్తుం ది, వ్యాధి రాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలి, పాటించాల్సి నజాగ్రత్తలు,ఆహారపు ఆలవాట్లు గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ప్రమీలా రాజకుమారి, డాక్టర్ సూర్యధర్మేంద్ర,సిహెచ్‌సి దంత వైద్యులు డాక్టర్ జి.మధు,ఫ్లోరోసిస్ జిల్లా ల్యాబ్ టెక్నిషియన్ అనిత,పిహెచ్‌సి సూపర్‌వైజర్లు,ఆరోగ్య కార్యకర్తలు, యం.ఎల్.హెచ్.పిలు పాల్గొన్నారు.

## నా రూటే సపరేటు అంటున్న సాయికృష్ణ



**ఉదయగిరి, ఆగష్టు 22,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఉదయగిరి పట్టణంలో సాయి కృష్ణ పార్సిల్ వాహనం ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి..పార్సెల్ వాహనం వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్న ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన తీరు మార్చుకోకపోవడం పలు వివాదాలకు కారణం అవుతుంది.గురువారం ఉదయం బస్టాండ్ సెంటర్లో వాహనాన్ని నిలిపి సరుకులు పంపిణీ చేస్తుండటంతో బస్టాండు సెంటర్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది పోలీస్ శాఖ కలుగజేసుకొని వాహనాన్ని పంపడానికి ప్రయత్నించినప్పుడు వారితోనే వాగ్వాదానికి ప్రయత్నించారంటే పార్సిల్ వాహనం ఆగడాలు ఎంతగా శృతిమించాయో అని స్థానికులు విస్మాయానికి గురయ్యారు.ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణంగా ఈ పార్సెల్ వాహనం ఉండటంతో పోలీస్ శాఖ అనేక మార్లు హెచ్చరించిన కూడా తన తీరు మార్చుకోకుండా అధికారులకు సైతం సవాలు విసురుతున్నారు.ఊరికి వెలుపుల సరుకులను ఆయా దుకాణాలకు పంపిణీ చేయాల్సి ఉండగా నేరుగా బస్టాండ్ సెంటర్లోకి వాహనాన్ని తీసుకొచ్చి ఖర్చులను లబ్ది పొందే విధంగా ఎక్కడంటే అక్కడ వాహనాన్ని నిలిపివేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలుగజేస్తున్నారు.పోలీస్ శాఖ వారు వాహన యజమాని పట్ల కఠిన చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యను లేకుండా చేయాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## కలువాయిలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



**కలువాయి ఆగష్టు 22 ప్రభాతవార్త :** పద్మవిభూషణ్ కొణిదల చిరంజీవి 69 వ జన్మదిన వేడుకలను గురువారం కలువాయి బస్టాండ్ సెంటర్‌లోచిరంజీవి అభిమానులు పవన్‌కళ్యాణ్, జనసేన నాయకులు పెద్దఎత్తున పాల్గొని భారీ కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాణా సంచను పేల్చారు. సిని కళామతల్లి ముద్దుబిడ్డగా, తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఎదురులేని కథానాయకుడుగా చిరంజీవి తనకంటు ఒక ఇమేజిని ఏర్పరచుకున్నారనిఈ సందర్భంగా అభిమానులు కొనియాడారు. ఈకార్యక్రమంలో చిరంజీవి పూర్వ అభిమానులు, బుర్రి రమణయ్య,చింతకాయల అశోక్, పునగాని కలువాయిబాబు,కార్తిక్,చింతకాలయ నరసింహులు,సుంకు రామకిషోర్,నరేష్, హరిప్రసాద్,శ్రీరాం నాగయ్య, శ్రీహరి, పెరంకొండ మనోహర్,వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న లుంబిని పాఠశాల



**చేజర్ల ఆగష్టు 22 ప్రభాతవార్త :** చేజర్లలలోని లుంబిని ప్రవేటు విద్యాల యం విద్యార్దులు గురువారం మానవ త్వం చాటుకున్నారు. ఈ పాఠశాలలో 15 సంవత్సరాలుగా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బి.నరసింహులు కొద్ది రోజులుగా అనారోగ్యం కారణంగా వైద్యశాలలో చేరారు.ప్రతి రోజు ఆప్యాయంగా పలకరించే నరసింహులు ఆరోగ్యం కుదుటపడాలని ఆయన వైద్య ఖర్చులకు లుంబిని పాఠశాల విద్యార్దులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కలిపి మానవతా దృక్పదంతో 40 వేల రూపాయాలు పోగు చేసి ఆయన సతీమణికి అందజేశారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా నిలిచి విద్యార్దులు చేసిన ఈ చిరు సహాయానికి పాఠశాల కరస్పాండెంట్ బి ,రమేష్, విద్యార్దులకు అభినందనలు తెలిపారు.

## నిందితులను ఉరి తీయాలి




**కోవూరు , ఆగష్టు 22 ప్రభాతవార్త :** కలకత్తాలో జరిగిన హృదయ విచారకర సంఘటనకు సంబంధించి వైద్య కళాశాల జూనియర్ డాక్టర్‌పై జరిగిన దమనకాండను నిరసిస్తూ గురువారం కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు కోవూరు పురవీధుల్లో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీరాణి మాట్లాడుతూ డాక్టర్‌పై జరిగిన హత్యాచారంలో నిందితులకు ఉరిశిక్షే సరైనదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులపైనే ఈ విధమైన దాడి జరగడం సహించరాని నేరమన్నారు. ఇటువంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్థానిక పాఠశాల ఆవరణ నుంచి బయలుదేరిన ఈ ర్యాలీ తాలూకా కార్యాలయ ప్రాంణం మీదుగా కోవూరు ప్రధాన రహదారిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ప్లకార్డులు చేబూని ఉయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డ ముద్దాయిల అరెస్ట్



**అనుమసముద్రంపేట, ఆగస్ట్22ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలం రాజవోలు గ్రా మంలో బంకు నిర్వహిస్తున్న ఓ మహిళ మెడలో బంగారు గొలుసును తస్కరించిన ఇద్దరు ముద్దాయిలను 48గంటల్లో సంగం సర్కిల్ ఏఎస్‌పేట పోలీసులు పట్టుకు న్నారు. ఈవిషయంపై ఆత్మకూరు డియ స్పీ కార్యాలయంలో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. డియస్పీ తెలిపన వివరాల మేరకు ఫిర్యాది రాజవోలు గ్రామానికి చెందిన కరేటి పెంచలమ్మ తాను నిర్వహిస్తున్న బంకులో కూర్చొని ఉండగా ముద్దాయిలు పొట్టేపాళెంకు చెందిన బద్దెపూడి సు బ్రహ్మణ్యం కొడుకు నాగేంద్ర , బోగోలుకు చెందిన మొగిలిగుండ్ల కోటేశ్వరరావ్ కుమారుడు రాజశేఖర్ లు చెడు వ్యసనాలతో అప్పులపాలై ఆ డబ్బులు తీర్చడానికి అక్రమమార్గాలు ఎంచుకొని చైన్ స్నాచింగ్‌కు ప్పాడ్డారని ఇద్దరు ముద్దాయిలు ఆత్మకూరు నుండి వింజమూరుకు వెళుతూ రాజవోలులోని పెంచలమ్మ బంకు వద్ద విక్రయించడానికి ఆపి ఒంటరిగా కనిపించిన పెంచలమ్మ మెడలోని గొలుసు లాక్కొని వెళ్ళగా బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై క్రైమ్ నెంబర్ 74/2024యుఎస్, 302(2)307 కింద కేసు నమోదు చేసి వారి నుండి 20గ్రామాల బంగారు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని డియస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగం సర్కిల్ సిఐ కె.వేమారెడ్డి , ఏఎస్‌పేట ఎస్ఐ కె.ప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు. దొంగతనం జరిగిన 48గంటల్లోనే చేదించి దొంగలను పట్టుకున్న పోలీస్ సిబ్బందికి డియస్పీ అభినందించారు.

## ఘనంగా చిరంజీవి జన్మదినవేడుకలు

**మర్రిపాడు, ఆగస్ట్22ప్రభాతవార్త:** మర్రిపాడులోని బస్టాండు సెంటర్‌లో గురువారం పద్మవిభూషణ్ మెగా స్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను జనసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌ను కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం సింగనపల్లి మాజీ ఎంపిటిసి సభ్యుడు రంతూని సత్కరించారు. సినీ పరిశ్రమలో చిరంజీవి చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డుతో సత్కరించడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండల జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బ్యారన్ల రిజిస్ట్రేషన్ రెన్యువల్ 28నుండి ప్రారంభం



**మర్రిపాడు, ఆగస్ట్22ప్రభాతవార్త:** 2024-25 పంట కాలానికి పొగాకు బ్యారన్ల రిజిస్ట్రేషన్ రెవెన్యువల్స్ ఈనెల 28 నుండి ప్రారంభమవుతాయిన పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలిపారు. 2024-25 పంట కాలానికి ఒక బ్యారన్‌కు దక్షణ ప్రాంత తేలిక నేలలకు 3.37హెక్టార్లు, 4275 కిలోల పొగాకు పండించడానికి అనుమతించారని, ఇది గత పంటకాలానికన్నా 625కిలోల అధికమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 167మిలియన్‌కిలోల పొగాకును పండించడానికి అనుమతించారని ఇది గత పంటకాలానికన్నా 25మిలియం కిలోలు అధికమన్నారు. బ్యారన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అక్టోబర్ 23వ తేదీ వరకు , 100రూపాయల అపరాధ రుసుముతో నవంబర్ 7వ తేదీవరకు ,400 రూపాయల అపరాధ రుసుముతో నవంబర్ 20వ వరకు రిజిస్ట్రేషన్ చేయబడుతుందని రాజశేఖర్ తెలిపారు. రైతులు పొగాకు బోర్డు అనుమతించిన పరిమితిమేరకే పొగాకును పండిచాలని అధికంగా పండిస్తే డిమాండ్ తగ్గిపోయి సరైన గిట్టుబాటు ధరలు లభించవన్నారు. గత మూడు సంవత్సరాలుగా ప్రపంచ దేశాల్లో పొగాకు తగ్గడం వలన భారతదేశం పొగాకుకు డిమాండ్ పెరిందని కానీ వచ్చే పంట కాలంలో అన్ని దేశాల్లో పొగాకు పంట పెరిగే అవకాశం ఉందన్నారు. బ్యారన్లు, పొలాలు అధిక ధరలకు కౌలుకు తీసుకోవడం వలన నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పుతులు పొగాకు పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని రాజశేఖర్ తెలిపారు.

## డ్యూటీ డాక్టర్‌పై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఆత్మకూరు , ఆగస్ట్22ప్రభాతవార్త:** మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర విద్యార్థి సంఘం ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో గురువారం పశ్చిమబెంగాల్‌లో డ్యూటీ డాక్టర్‌పై జరిగిన సంఘటనను నిరసిస్తూ మోమితాదే బ్నాథ్ వెంటనే న్యాయం జరగాలని, అత్యాచారానికి పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని , పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ చర్యలను హెచ్చరిస్తూ ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలోఓ విద్యార్థినిలతో రాక్షసుల చేతిలో ప్రాణాలు వదిలిన మోమితా దేబ్నాథ్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ కిషోర్‌రెడ్డి , ఆంధ్రవిద్యార్థి సంఘం నియోజకవర్గ కన్వీనర్ మహంఒత్‌రెడ్డిలు మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పశ్చిమబెంగాల్లో జరిగిన ఘటనతో సిగ్గుతో తలవంచుకోవాలి ్సన పరిస్థితి ఏర్పడిందని దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78సంవత్సరాలవుతున్నా ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అత్యాచారానికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజం భయపడే విధంగా చర్యలు ఉండాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను విజయవంత చేయండి : ఎమ్మెల్యే




**కోవూరు , ఆగష్టు 22, ప్రభాతవార్త** గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. నెల్లూరులోని ఆమె నివాసంలో మీడియాతో గురువారం మాట్లాడారు. పంచాయతీ పరి ధిలో గ్రామ సభల ద్వారా సమిష్టి నిర్ణయాలు తీసకునే ప్రజాస్వామిక సాంప్రదా యాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. గ్రామ సభలు తిరిగి నిర్వహించడం ద్వారా ఆసత్ సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆలోచనల మేరకే ప్రతి పంచాయతీలో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల కృషి ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండో విడత 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాలకు ఒక్క రూపాయి జమ చేయకుండా ఆర్థిక సంఘ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని, గత వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. గ్రామ సభలకు హాజరై గ్రామాల్లోని స్థానిక సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తేవాల్సిందిగా ప్రజలను కోరారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి పంచాయతీలోనూ గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల సమిష్టి నిర్ణయంతో గ్రామాభివృద్దిలో భాగస్వాములు కావాల్సిందిగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు.

## కట్టుబడిపాళెంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ ఇంటిని సైతం తగలబెట్టారు



**బుచ్చి ఆగష్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండ లంలోని కట్టుబడిపాళెం గ్రామంలో బుధవారం వినాయకచవితి చందాల కు సంబందించి ప్రారంభమైన ఘర్షణ చిలికి చిలికి గాలివానగా మారింది.బుధవారం ఘర్షణ జరగగా రాత్రికి ఇంటిని సైతం తగలబెట్టారు. దీంతో ఇంట్లోని వస్తువులన్ని అగ్నికి ఆహుతి అయ్యాయి. గ్రామంలోని ప్రజలు ఎప్పుడు ఏమి జరుగుతుందోనని హడలిపో తున్నారు. విషయం తెలుసుకున్న సిఐ శ్రీనివాసులురెడ్డి ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇటువంటి సంఘటనలకు పాలుపడిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## ఆరునెలలో అవార్డు అందుకుని శభాష్ అనిపించుకున్న రమణబాబు బదిలీ





**బుచ్చి ఆగస్టు 22 ప్రభాతవార్త** బాద్యతలు చేపట్టిన ఆరునెలలోనే ఉన్నతాధికారుల మన న్న లు అందుకున్న కమిషనర్ ఇ.వి. రమణబాబు బదిలీ అయ్యారు. ఎన్నికల సమయంలో ఆయ నను మాచర్ల నుండి బుచ్చికి బదిలీ పై వచ్చారు .ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎల్. చంద్రశేఖర్‌రెడ్డిని పొదిలికి బదిలీ చేయగా ప్రస్తుతం ఆయన మరలా బుచ్చి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించ నున్నారు. ఇ.వి రమణబాబు ఎన్నికల సమయంలో బుచ్చి కమిషనర్‌గా వచ్చి ఎన్నికల కాలాన్ని కూడా ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు. పారిశుద్ధ్యంపైన ప్రత్యేక దృష్టి పెట్టారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలో కొత్త కొత్త విధానాలు ప్రవేశపెట్టి నగరపాలక పంచాయితీ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషిచేసి ప్రజల మనన్నలు,ప్రజాప్రతి నిధుల మనన్నలు పొందారు. ఆగష్టు 15న ఉత్తమ పుర స్కార్ అవార్డు కూడా అందుకున్నారు.ప్రస్తుతం ఆయన కృష్ణా జిల్లా నందిగామకు బదిలీ అయ్యారు. నగర ప్రజలు,మున్సిపల్ సిబ్బంది రమణబాబుకు వీడ్కోలు పలికి,చంద్రశేఖర్‌రెడ్డికి స్వాగతం చెప్పనున్నారు.

## సిఐ శ్రీనివాసులురెడ్డిని సన్మానించిన టిడిపి నాయకులు



**బుచ్చి ఆగస్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నూతన సిఐగా బాద్యతలు స్వీకరించిన శ్రీనివాసులురెడ్డిని టిడిపినాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, దుగ్గిశెట్టి హరినాద్, కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్బంగా టిడిపినాయకులు మండలంలో లాఅండ్‌ఆర్డర్ పటిష్టంగా అమలు చేయాలని,ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని చెప్పారు.వెంటనే స్పందించిన సిఐ శ్రీనివాసులురెడ్డి టౌన్,మండలంపైన ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు.

## నాగమాంబాపురం లేఔట్ లబ్ధిదార్డులకు న్యాయం చేయండి

## ఎంపిడిఒకి జనసేన నాయకుల వినతి



**బుచ్చి ఆగస్టు 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగమాంబాపురంలో కొట్టాలు మంజూరు చేసిన లేఔట్‌లో లబ్దిదారులకు న్యాయం చేయాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు మాదవ్, జనసేననాయకులు కె. ప్రసాద్, జనసైనికులు ఎంపిడిఒకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా వారు ఎంపిడిఒతో మాట్లాడుతు వెంకట శేషయ్య అనే కాంట్రాక్టర్‌ని లబ్దిదారులకు పరిచయం చేసి మీ ఇంటి నిర్మాణం బాద్యతలు ఇతనికి ఇచ్చారు.మీరు జాగ్రత్తగా నిర్మాణం చేసుకోండి అని చెప్పడం జరిగింఇ. లబ్దిదారుడుకి ప్రభుత్వం ఇచ్చే నగదుతోపాటు, ఇంటికి మరో 20 వేలు నగదు తీసుకోవడం జరిగిందని వారు ఎంపిడిఒకి తెలిపారు. ఇటుకల నిర్మాణానికి 30 వేల రూపాయాలు అదనంగా తీసుకున్నాడు. కాని సంవత్సరాలు గడుస్తున్న ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడని వారు ఆరోపించారు. గతంలో కూడా ఈ విషయాన్ని మీదృష్టికి తీసుకొని రావడం జరిగింది. మీరు ఇకనైనా స్పందించి కోట్టాలు లేవుట్‌లోఉన్న లబ్దిదారులకు న్యాయం జరిగేలా చేయాలని వారు వినతి పత్రం అందజేశారు.

## కావలి రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలు తన మనసును హత్తుకున్నాయి !



**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కావలి రెడ్‌క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు తన మనసును ఎంత గానో హత్తుకున్నాయని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రధాన కేంద్రం జెనీవా అధికారిణి కాతేరిన మేరీ మార్టిన్ తెలిపారు. కావలి రెడ్‌క్రాస్‌ను గురువారం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ బృందం సందర్శిం చింది. ఆమెతో పాటు ఇంటర్నే షనల్ కమిటీ ఫర్ రెడ్‌క్రాస్ భారత దేశ సహకారాధికారులు జాన్ జార్జ్, ఇండియన్ రెడ్‌క్రా స్ సొసైటీ సమాచార అధి కారిణి రాణి విభూషిత, ఆంధ్రప్రదేశ్ రెడ్‌క్రాస్ యూత్ కోఆర్డినేటర్ తెనాలి మధుబా బులు ఈ బృందంలో పాల్గొన్నారు. వారికి కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాకారపు రవిప్రకాష్‌లు ఘనంగా స్వాగతం పలికారు. రెడ్‌క్రాస్ రక్త కేంద్రం మరణానంతర సేవలు, యోగ తదతర విభాగాలను ఈ బృందంలోని ప్రతినిధులు పరిశీలించారు.కావలి యూత్ రెడ్‌క్రాస్ ప్రతినిధులు బీద లక్ష్మీనంద, సౌందర్య దీపిక, కీర్తన, సావిత్రి, శ్రావ్య, ధాత్రి, తేజస్వీనిలు కావలి రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న సేవా ప్రకల్పాలు, కార్యక్ర మాలపై దృశ్య మాద్యమ ప్రదర్శన (పవర్ పాయింట్ ప్రజంటేషన్) ఇచ్చారు.అనంతరం కేతిరిన మేరీ మార్టిన్ మాట్లాడారు. జెనీవా నుండి తాను పలు దేశాలు పర్యటిస్తూ ఇండియాకు వచ్చానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కావలి రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాలు తన మనసును హత్తుకున్నాయన్నారు. కావలి యూత్ రెడ్‌క్రాస్‌ను రాష్ట్రానికి, దేశానికి ఒక నమూనాగా తీర్చిదిద్దారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తలసేమియా కేంద్రం ప్రధాన దాత రమేష్‌రెడ్డి, సంచార జాతుల ప్రజలకు సేవలందిస్తున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నందవనం సీతాలక్ష్మి, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం శివరామసుబ్బయ్య కాలనీలో కావలి యూత్ రెడ్‌క్రాస్ బాధ్యులు పి.వి.సాయితేజ, పి.సాయికుమార్, బెజవాడ ప్రసన్నకుమార్‌లు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధులు పరిశీలించారు. పాఠశాల దూరం కావడంతో నడిచే వెళ్లేందుకు ఇబ్బం దిపడుతున్న 8వ వార్డు మున్సిపల్ హైస్కూలుకు చెందిన ముగ్గురు బాలికలు, ఒక బాలుడుకి నూతన సైక ిళ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, పార్వతీశంకర్, రాజశేఖర్, హరినారపరెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, మధుసూదన్‌రెడ్డి, బి.ఎస్.ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.




## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 22 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర మనవరాలు ఆఫ్ శారీ ఫంక్షన్‌లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నెకు చెందిన తాతా రాజేంద్ర, సునీత దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మి నలుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ మండలం తాళ్ళపాళెంకు చెందిన మక్కి శ్రీహరి,విజయలక్ష్మి దంపతుల కుమార్తె మమత గంధపు నలుగు కార్యక్రమంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ శ్రావణ్‌కుమార్‌ను కలిసిన జనసేన నాయకులు



**కావలి రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త** నూతనంగా బాధ్యతలు చేపట్టిన కావలి తహాశీల్దార్ పి.శ్రావణ్‌కుమార్‌ను గురువారం కావలి రూరల్ మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు తుళ్ళూరు తిరుపతిస్వామి, పాలడుగు వెంకటేశ్వర్లు, తోట సాయి, జయరాం, తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిహెచ్‌సిని సందర్శించిన ఎపిసిఆర్‌పిఎఫ్ ప్రతినిధులు



**వింజమూరు,ఆగస్ట్ 22ప్రభాతవార్త:** వింజమూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను గురువారం ఆంధ్రప్రదేశ్ కంజ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ప్రతినిధులు చేబ్రోలు వసంతరావ్, లక్కు శ్రీనివాసులురెడ్డి,కురుకుంట్ల శ్రీనివాసులు, బండి చెంచయ్యలు సందర్శించారు. ఈసందర్భంగా వారు అక్కడ రోగులకు అందుతున్న వైద్యసేవలను , వైద్యాధికారుల పనితీరును తెలుసుకున్నారు. సిహెచ్‌సిలోని రోగులకు ఇచ్చే మందులను పరిశీలించి తేది దాటిన వాటిని గుర్తించి డాక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు వసంతరావ్ మాట్లాడుతూ రాత్రి సమయాల్లో విద్యుత్ సరఫరా లేనప్పుడు సిహెచ్‌సిలో జనరేటర్ సౌకర్యం లేకపోవడంతో రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని , ప్రధాన రహదారి నుండి ఆసుప త్రికి వెళ్ళే రహదారి కి లైట్లు లేకపోవడాన్ని గుర్తించామన్నారు. ఆసుపత్రి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## మహేంద్ర గృహప్రవేశానికి హాజరైన బొల్లినేని



**వింజమూరు,ఆగస్ట్22ప్రభాతవార్త:** టిడిపి వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి చావా మహేంద్ర గృహ ప్రవేశ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావ్ హాజరయ్యారు. గురువారం స్థానిక బిసికాలనీలో చావా మహేంద్ర నూతనంగానిర్మించిన గృహ ప్రవేశ వేడుకల్లో బొల్లినేని పాల్గొన్నారు. అనంతరం స్థానిక టిడిపి నేతలతో కలసి పలు రాజకీయ అంశాల గురించి చర్చించారు. ఎన్‌డిఎ కూటమి ఏర్పాటుతో ఎన్నికల హామీలు చెప్పిన విధంగా సూపర్-6 పూర్తిస్థాయిలో అర్హులకు అందిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొంగటి రఘునాధరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి చల్లాశ్రీనివాసులు,దంతులూరి వెంకటేశ్వరరావ్, యన్నం రామ చంద్రారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లునాయుడు, ఎంఎస్‌నాయుడు, యారం కృష్ణయ్య, నీలం పెరుమాళ్ళు, తిరుపతాచారి, ఎరుకలనాయుడు, ఊసా మధు, ప్రసాద్, ఏగినేని శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను విజయవంతం చేద్దాం



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 22,ప్రభాతవార్త:** జెనసేన పార్టీ అధినేత,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాల అధ్యక్షులు పోతురాజు టోనీబాబు ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలు,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గురువారం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ వద్ద గల నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్బంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల 27,28,29,30,31 తేదీలో లాగే వచ్చే నెల 1,2 తేదీల్లో 1వ తేదీ జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగనున్నట్లు,2వ తేదీ పవర్ స్టార్ మెగా రక్తదాన శిభిరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జెనసేన పార్టీ నాయకులు షాన్‌వాబ్,ప్రశాంత్, షఫీ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా "మోగాస్టార్ చిరు" జన్మదిన వేడుకలు



**నెల్లూ్లరు,ఆగస్టు22 ప్రభాతవార్త-విద్య** పద్మభూషన్, మోగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షు లు ఈగి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా నగరంలోని స్దానిక మద్రాసుబస్టాండ్ సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నాకా ్యంటీన్‌లో పేదలను అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా యువత జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతు తమ అభిమాన నాయకులు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్బంగా నేడు అన్నదాన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నేత్ర, రక్త బ్యాంకులను ఏర్పాటుచేసి అభిమానులను బాగస్వాములను చేయటం ద్వారా అభిమానుల స్దాయిని పెంచిన ఘనత చిరుకే దక్కుతుందన్నారు. కరోనా సమయంలో సినిమా కార్మికులను నిత్యావసరాలను పంపిణీచేసి ఎంతో మంది ఆకలి తీర్చటం జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల కేరళలో ఏర్పడిన ప్రకృతివిపత్తు బాదితులను ఆదుకోవటం కోసం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి రూ.కోటి విరాళాన్ని అందించి ఆసరాగా నిలిచిన మహోన్నత వ్యక్తి తమ చిరు అని అంతటి మహనీయుడు నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఉండాలని, ఆనయ నూతనంగా నటిస్తున్న విశ్వంబర సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టాలని ఆకాంక్షించారు. చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు ఏటూరి రవికుమార్, రాంచరణ్ యువత జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌యాదవ్, నాయకులు గుర్రం కిషోర్‌బాబు, సర్వేపల్లి సునీల్, చిత్తూరు రాము,వెంకటరమణ, జగదీష్, అజీజ్, నాగ, రసూల్, గణేష్, రాము, నరసింహ, లక్ష్మణ్, మహేష్‌బాబు , నందిని తదితరులు పాల్గొన్నారు.

## గిన్నీస్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకున్న జెనెక్స్ విద్యార్ధినిలు



**నెల్లూరు,ఆగస్టు22 ప్రభాత వార్త-విద్య** నగరంలోని స్దానిక హరనాధపురంలోని జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్ద్ధినిలను గిన్నీస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకుని సత్తా చాటారు.ఈ సందర్బంగా స్దానిక కళాశాలలో విదా ్యర్ద్ధినిలకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విద్యా సంస్దల డైరెక్టర్స్ ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు మాట్లాడుతు తమ కళాశాలలో బిసిఏ డిగ్రీ ప్రధమ సంవత్సరం చదువుతున్న పి.దుర్గాభవాని కర్నాటక రాష్టం బెలగాం రాష్టంలో గిన్నీస్ వాసు నిర్వబహించిన పోటీల్లో 75 గంటలు స్కేటింగ్ చేసి గిన్నీస్ రికార్డును సొంతం చేసుకుందన్నారు. అలాగే బిసిఏ విద్యార్ద్ధిని టి.శ్రీజ ముంబైలో నిర్వహించిన ఆసియా కప్ పోటీల్లో మూడుబంగారు పతకాలు సాదించి వచ్చేనెలలో తాయిల్యాండ్ దేశంలో నిర్వహించనున్న వరల్ ్డకప్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావటం సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్దులు ఇద్దరు దేశానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషిచేయటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం విజయాన్ని సొంతం చేసుకున్న వారు భవిష్యత్‌లో కూడా మరిన్ని విజయాలు సాదించి సత్తా చాటాలని ,నగరానికి ,జిల్లాలకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్ద్ధినిలకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, స్కేటింగ్ కోచ్ శరత్, ఫిజికల్ డైరెక్టర్ బాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ గిరిబాబుకు ఘన సన్మానం



**ఉదయగిరి,ఆగష్టు 22,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబును తెలుగు దేశం పార్టీ నాయకులు చల్ల ప్రసాద్ ఘనంగా సత్కరించారు.ఆగష్టు 15వ తేదీ మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదుగా ఉత్తమ పోలీస్ సేవా పథకాన్ని అందుకున్న సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.ఉదయగిరి సర్కిల్ పరిధిలోని మండలాల్లో శాంతి భద్రతల విజయంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకు సేవ చేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబును శాలువా కప్పి పూలమాలతో సత్కరించి మంత్రి చేత అవార్డు తీసుకుంటున్న ఫోటోలను ఒక మంచి ప్రేమలో ఏర్పాటు చేసి ఆయనకు బహుకరంగా ఇచ్చారు.రాబోయే రోజుల్లో ఆయన సేవ వలన మరిన్ని పథకాలు ఆయనను వరిస్తాయని వారి సందర్బంగా తెలిపారు. పలువురు పాల్గొన్నారు.

## సీఐను సత్కరించిన జనసేన నేతలు



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త** : కోవూరు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. సుధాకర్‌రెడ్డిని గురువారం కోవూరు నియోజకవర్గ జనసేన కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో జనసైనికులు శాలువా, పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జనసైనికులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్‌బాషా, మండల పార్టీ అధ్యక్షుడు అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది

### - ఎమ్మెల్యేకు విన్నవించిన రాధికారెడ్డి



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త** : కోవూరులోని శాంతినగర్ 3వ వీధి ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న కారణంగా మురికి నీరు అంతా వర్షపునీరులా పాఠశాల రోడ్లపై ప్రవహిస్తున్నాయని, దీని వలన విద్యార్థులు, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల కరస్పాండెంట్ కె. రాధికారెడ్డి గురువారం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనేక సార్లు ఈ మురికి నీటిలో విద్యార్థులు జారి పడి ఇబ్బందులకు గురయ్యారన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో వేసిన చెత్తను ఏ రోజుకు ఆ రోజు శుభ్రం చేయకపోవడం వలన చెత్త అంతా రోడ్లపై ఉందని, దీనిపై తగు ఆదేశాలు ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలకు వచ్చే ప్రధాన రహదారిలోనే ప్రభుత్వ మద్యం షాపు ఉండడం వలన ఆ రహదారి గుండా బాలికలు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థను సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా చెత్తను కూడా ఏ రోజుకు ఆ రోజు తరలించేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి సూచనలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు గాదిరాజు అశోక్‌కుమార్, ఉన్నారు.

## కంటి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారని, వీటిని ఆయా పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో గురువారం కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు మానవ శరీరంలోని ప్రధాన అవయవమైన కళ్ల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంటికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని నివృతి చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో జీవితమే అంధకారం అయ్యే పరిస్తితి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆప్తమాలజిస్ట్ లక్ష్మీప్రసన్న 665 మంది బాలికలకు పరీక్షలు నిర్వహించి అందులో 25 మందికి కంటి అద్దాలు అవసరమవుతాయని గుర్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝూన్సీరాణి, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతా మాధురి, తదితరులు ఉన్నారు.

## ముగిసిన పవిత్రోత్సవాలు




**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త** :కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మహాసుదర్శన హోమం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతనం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. రుత్వికులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, భానుస్వామి, సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## కోవూరులో జెడ్పీ చైర్మన్



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీకి రావడం , ఆ ప్రాంతానికి వచ్చిన పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ కృష్ణచైతన్యను శాలువా, బొకేతో సత్కరించడం, ఆ కేంద్రం ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో కూడా జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. మొత్తం మీద తొలిసారిగా కోవూరు మండలంలో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ హాజరు కావడం టీడీపీ నాయకుల్లో చర్చనీయాంశమైంది.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



**కోవూరు , ఆగస్టు 22 ప్రభాతవార్త** :ఆంజనేయ స్వామి వారి పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు శ్రీకాంతాచార్యులు, నాగరాజాచార్యులు సీతారాముల కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని కనులారా గాంచినా, చెవులారా విన్నా ముక్తి కలుగుతుందని భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను, అన్నప్రసాదాలను అందజేశారు. ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా సాయం వరదయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయం కృష్ణచైతన్య, శ్రావణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.